
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com 16 శనివారం నవంబర్ 2024 సంపుటి :2 సంచిక: 54 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా
# తెలంగాణ రాష్ట్రం

- కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే
- కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్

2






## వారిది ఔరంగజేబ్ ఫ్యాన్స్ క్లబ్

మహారాష్ట్ర ప్రచారంలో అమిత్ షా విమర్శలు
హెలికాప్టర్‌ను తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

6




గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన

## ఘనత మాదే

### ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

2

## మామీద కోపంతో పేదలకు నష్టం చేయొద్దు

రైతులను జైళ్ల నుంచి విడుదల చేయాలి
రేవంత్‌కు తప్పకుండా పేదోడి ఉసురు తగులుతుంది : కేటీఆర

**సంగారెడ్డి, నవంబర్ 15 (తెలంగాణ వీణ):** మామీద ఉన్న కోపంతో పేదలకు నష్టం చేయొద్దని, సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే మాతో కొట్లాడు.. రాజకీయంగా తలపడు కానీ పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ రద్దు చేసి, వెంటనే వారిని జైళ్ల నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతులతో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ శివార్లలో ఫార్మాసిటీ కేసీఆర్ పెడితే రేవంత్ వాళ్ల కుటుంబ సభ్యుల కోసం మార్చారు. లగచర్లతో పాటు సంగారెడ్డి జిల్లా న్యాలకల్‌లో కూడా రైతులు పోరాటం చేస్తున్నారన్నారు. కేసీఆర్ మీకు అండగా ఉంటారు... ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటాం.. ఈ ప్రభుత్వానికి తప్పకుండా పేదవాడి ఉసురు తగులతది. 30, 40 కిలోల బరువు లేని పిల్లలు కలెక్టర్‌పై హత్యాయత్నం చేశారని కేసులు పెట్టడానికి మనసు ఎలా ఒప్పింది రేవంత్ రెడ్డి..? చేతనైతే మాతో కొట్లాడు. రాజకీయంగా మాతో తలపడు. పేదలకు కష్టం కలిగించొద్దు. ఈ కేసులన్నీ రద్దు చేసి రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. రైతులకు, పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. గర్భిణి అయిన జ్యోతిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రేపు హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తుంది. పేద వర్గాలకు అండగా నిలబడడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు.




## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత

రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సిద్దిపేట,నవంబర్15(తెలంగాణ వీణ):** వికారాబాద్ కలెక్టర్‌ను కొట్టడం తప్పే అంటున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అరెస్టులు చేయొద్దంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓ కేంద్రమంత్రి మాట్లాడే మాటలేనా అని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

2



## లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ కుట్ర

రైతులను రెచ్చగొడుతున్న కేటీఆర్, హరీశ్‌రావు : మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబర్ 15 (తెలంగాణ వీణ):** లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు.ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి తమకు అప్పగించారని విమర్శించారు.



## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారు
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం

2

**భైంసా, నవంబర్ 15(తెలంగాణ వీణ):** నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు.



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

## సంపాదకీయం

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ భూసేకరణ తీరు!

భూసేకరణ విషయంలో గత బిఆర్ఎస్ అనుసరించిన నిరంకుశ విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోంది. రైతులను భూములు లేకుండా చేయడం సరికాదు. ఆరార్ ప్యాకేజీ ఇవ్వండ కాదు..భూమికి భూమి ఇవాలన్న నిబంధనలతో ముందుకు సాగాలి. అలాగే ప్రభుత్వ భూములు ఉన్న దగ్గర మాత్రమే పరిశ్రమలు పెట్టాలి. గతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ భూసేకరణ అంతా బలవంతంగా సాగింది. రైతులను రోడ్డున పడేశారు. వారికి భూమి లేకుండా చేశారు. దీంతో రెండు నష్టాలు ప్రధానంగా జరుగనున్నాయి. ఒకటి వ్యవసాయం దెబ్బతినడంతో పాటు..రైతులు వారి కుటుంబాలు దిక్కుదివాణం లేకుండా పోతున్నాయి. బిఆర్ఎస్ హయాంలో ఇదే జరిగింది. రైతుల భూములు గుంజుకుని వారికి అరకొరగా ప్యాకేజీ ఇచ్చి రోడ్డున పడేశారు. అధికారులు బాగుపడ్డారు. లీడర్లు బాగుపడ్డారు. ఇళ్లూ, భూములు ఇచ్చిన రైతులు మాత్రం దిక్కులేని వారు అయ్యారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం భూ సేకరణ జరిగిన ప్రతి ప్రాంతంలో ఇదే జరిగింది. వైఎస్ హయాంలో గంగవరం పోర్టు కోసం జాలర్లను బలవంతంగా ఖాళీ చేయించారు. పోర్టు వచ్చింది. వారి కుటుబాల్లో మాత్రం ఉద్యోగాలు రాలేదు. వారికి సక్రమమైన రీతిలో ఆర్ఆర్ ప్యాకేజీ రాలేదు. చివరకు గంగవరం పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. మచిలీపట్నం పోర్టు కావచ్చు..పోలవరం పరాజెక్టు కావచ్చు...మరే ఇతర ప్రాజెక్టు అయినా కావచ్చు..అలాగే జరిగింది. పోలవరం నిర్వాసితులకు ఇప్పటికీ కనీసం ఇల్లు కూడా సక్రమంగా కట్టి ఇవ్వలేదు. గుంజుకున్న భూములకు భూములు ఇవ్వలేదు. మల్లన్నసాగర్ రైతుల గతి కూడా అంతే అయ్యింది. ప్రజెక్టు వచ్చాక భూములు ఉన్నవారు, కొనుక్కున్న వారు బాగుపడ్డారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు...ఇలా చెప్పుకుంటూ పోతే... అనేక ఉదాహరణలు మన కళ్లకు కనబడుతున్నాయి. ఎక్కడా భూములు ఇచ్చిన వారు బాగపడలేదు. భూములు తీసుకున్న వారు, ఆ చుట్టుపక్కల కొనుక్కున్న వారు మాత్రమే బాగుపడ్డారు. ఇప్పుడు కూడా లగచర్లలో ఏర్పాటయ్యే ఫార్మా కంపెనీ ద్వారా కూడా అదే జరుగుతుంది. అందువల్ల భూసేకరణ పద్దతి మారాలి. అవసరం కోసం భూములు ఫార్మా పరిశ్రమలు పెట్టే వారే కొనుక్కోవాలి. ఫార్మకంపెనీలకు భూసేకరణ ద్వారా భూములు ఇవ్వడం కాకుండా వేలం పాట ద్వారా కావాల్సిన భూములు కొనుగోలు చేసుకునేలా చేయాలి. కంపెనీలు పెట్టాలనుకునే వారు భూములు కొనుక్కునేలా చేయాలి. ఇకపోతే భూములన్నీ పరిశ్రమలకు కేటాయిస్తూ పోతే వ్యవసాయం దెబ్బతింటుందని గుర్తించాలి. రైతులను వ్యవసాయం చేసి, మనకు అసవరమైన ఆహారధాన్యలు పండించేలా ప్రోత్సహించాలి. మనదేశం నూనెల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతోంది. దానినుండి బయటపడేందుకు మన భూమల్లో నూనెగింజలు పండించేలా రైతులను ప్రోత్సహిస్తే బంగారం పండుతుంది. వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు పంటలు పుష్కలంగా మన నేలల్లో పండుతాయి. ఈ పంటలను ప్రోత్సహిస్తే..అవసరాలు తీరడంతో పాటు, రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారు. వ్యవసాయాధారిత కుటీర పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించ వచ్చు. ఉపాధి, ఉద్యోగాలకు పరిశ్రమలే రావాల్సిన అవసరం లేదు. వ్యవసాయం, అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. నిరుద్యోగ సమస్య తీరగలదు. లగచర్ల విషయానికి వస్తే రైతులను సంప్రదించాలి. అఖిలపక్షంలో చర్చించాలి. అసలు ఫార్మా అవసరమా లేదా అన్నది కూడా విస్తృతంగా చర్చించాలి. ఇప్పటికే కాలుష్యంతో చస్తున్నాం. ఈ ఫార్మా కంపెనీతో కాలుష్యం పెరుగుతుంది. అందువల్ల బిఆర్ఎస్ అనుసరించిన నిరంకుశ విధానాలను రేవంత్ సర్కార్ విడనాడాలి. రైతులను రోడ్డున పడేసే కార్యక్రమాలను పక్కన పెట్టాలి. జీవనాధారమైన భూములు లాక్కొని అభివృద్ధి చేస్తామంటే... నమ్మడానికి లేదు. భూములు ఇచ్చిన రైతులు కుటుంబంతో ఎక్కడికి పోవాలి? ఎలా బతకాలి? అన్నది కూడా ఆలోచన చేయాలి. మమ్మల్ని చంపినా మా భూములివ్వం... ఇంచుభూమిని కూడా వదులుకోం అని లగచర్లతోపాటు సమీపంలోని పెచ్చెర్లగడ్డ తండా, ఆర్బీ తండా బాధిత రైతు కుటుంబాలు మొత్తుకుంటున్న వేళ, పాలకులు వారి గురించి ముందు ఆలోచించాలి. మీడియా ముందుకు వచ్చిన వారి గోడును వినాలి. వారి భూములు తీసుకోవాల్సి వస్తే..భూమికి భూమి ఇవ్వాలి. అలాగే ఇల్లుకు ఇల్లు ఇవ్వాలి. దాంతో పాటే పరిహారం కూడా ఇవ్వాలి. అల ఇవ్వడానికి వారిని ఒప్పించాలి. అంతేగాని బలవంతంగా భూసేకరణ సరికాదు. మా ఇండ్ల వద్దకొచ్చి.. మీ భూములు ఇచ్చేయండి, ఫార్మా కంపెనీ పెడుతున్నమని చెప్తున్నారు. సర్వేల పేరుతో రోజూ మా ఇండ్ల చుట్టూ తిరుగుతున్నరు. అధికారులు కూడా మా భూములు తీసుకుంటా మని బెదిరిస్తున్నరు. మాకు ఫార్మా కంపెనీ అక్కర్లేదు.. కంపెనీ పెడితే మా భూములు నాశమవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతుల బాధలను ఆలోచించాలి. ఉన్న భూములను సర్కారు లాక్కుంటే తామెలా బతకాలని బాధితులంతా గోడు వెళ్లబోసుకున్నారు. తమ ప్రాణాలు పోయినా భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. నోటీసులు కూడా ఇవ్వలేదని స్పష్టంగా చెప్తున్నారు.. ఫార్మా ఎందుకు పెడుతున్నారో చెప్పలేదని వారు తెలిపారు. 9 నెలలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని బాధితులే అంటున్నారు. ఈ ఫార్మా సిటీ వల్ల మాకున్న భూమి, ఇల్లుతో సహా సర్వం పోతుందని వాపోతున్నారు. పుట్టిన నాటి నుంచి ఈ భూములతో మాకు అనుబంధం ఉంది. ఒక్కసారిగా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలని అంటే మేం ఎక్కడికి వెళ్లాలి, ఎలా బతకాలని వారు వేస్తున్న ప్రశ్నలకు నేరుగా సిఎం రేవంత్ రెడ్డి, అధికారులు సమాధానం ఇవ్వాలి. మాకున్న పొలమే మాకు జీవనాధారం. ఫార్మా కంపెనీ కోసం మా పొలాలు కావాలని అడగడం సరికాదు. నోటికాడి కూడును లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉన్న భూమి పోతే ఎలా బతకాలి? అధికారులొచ్చి ఫార్మా కంపెనీకి భూములియ్యమంటున్నారు. మీకు మా భూములే దొరికాయా. ఉన్న భూములు ఇచ్చేసి మేమెలా బతకాలి? అలాగని మా భూములు తీసుకుంటామంటే అస్సలు ఊరుకునేది లేదు. జానెడు భూమికి కొట్టుకుసచ్చే రోజులివి. నాకున్న భూమి మొత్తం ఇవ్వమంటే ఎలా? అంటూ ఒక్కో కుటుంబం ఒక్కో గాధ వినిపిస్తోంది. నిజంగానే ఇది కన్నీటి వ్యథ. దీనిని అంతా ఆలోచించాలి. ప్రభుత్వమే తన విధానాలను మార్చుకోవాలి. రైతులను వేధించి భూములు తీసుకోవడం సిరికాదు. ఆర్ఆర్ ప్యాకేజీలు భూమికి భూమి, ఇంటికి ఇల్లు అన్న పద్దతిలో ముందుకు రావాలి. లేదా భూములను అమ్ముకునే రైతుల నుంచి మాత్రమే సేకరించాలి. లేదా ప్రభుత్వ భూముల్లో మాత్రమే పరిశ్రమలు పెట్టాలి. అలా కాకుండా రైతుల భూములను గుంజుకుని పరిశ్రమలు పెడతామంటే కుదరదు.

మొదటి పేజీ తరువాయి

## ఘనత మాదే

**పట్నా,నవంబర్15(తెలంగాణ వీణ):**



దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం అద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదివాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

## కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం

**హైదరాబాద్,నవంబర్15(తెలంగాణ వీణ)**

మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదుని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట పర్యాటక భవన్‌లో లోక్ మంథన్‌పై కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో ఈ ఏడాదిలో అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్‌మంథన్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, 22న లోక్‌మంథన్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్మ ప్రారంభిస్తారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా 24న జరిగే ముగింపు కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రులు [illegible] జేంద్ర సింగ్ షేకావత్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, విదేశీ అతిథులు హాజరుకానున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. 'రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది' అని కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత

కలెక్టర్‌ను కొట్టినా అరెస్టులు వద్దంటున్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి పదవికి అర్హుడా అని ప్రశ్నించారు. బాధితులు నిరసన తెలపడంలో తప్పులేదని.. కానీ అధికారులపై దాడి చేయడం తప్పన్నారు. కలెక్టర్‌ను కొట్టే ధైర్యం వీరికి ఎక్కడి నుంచి వచ్చిందని అడిగారు. పైనున్న నాయకుల ప్రోత్సాహం వల్లనే కదా అని ప్రశ్నించారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కో సీనియర్ అధికారి నియమించి ధాన్యం కొనుగోలను పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు పండాయి అంటున్నారు బీఆర్ఎస్ నాయకులు.. కానీ రాష్ట్రంలో అత్యధికంగా పంటలు పండాయని తెలిపారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదన్నారు. 20 మంది డిఫల్టర్‌లు ప్రభుత్వ బకాయిలు చెల్లించి కొనుగోలులో పాల్గొనాలని తెలిపారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారని.. వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. కోటి 16 లక్షల ఇండ్లను 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేయిస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లు తమ ఐడీ కార్డుతో పరిచయం చేసుకోవాలని.. దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. మేడ్చల్ వద్ద రోడ్డుపై సర్వే పెపర్లపై సమాచారం లేదని.. అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వేపై ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి సోషల్ మీడియా వేదికగా విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ కుట్ర

అయినా తాము నిధులు సమకూర్చుకుంటున్నామని చెప్పారు. హరీష్ రావు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈరోజు(శుక్రవారం) గాంధీభవన్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సన్నాలు పండించిన ప్రతీ రైతుకు బోనస్ ఇస్తాం. రైతులు ఎవరు చింతించవద్దు..అందరికీ బోనస్ ఇస్తాం. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోపే రూ.500 బోనస్ ఇస్తాం.సూచనలు చేయండి కానీ దుష్ప్రచారం చేయకండి. ప్రభుత్వ అధికారులను తరిమి కొడతామని అగ్ర నేతలు చెప్పారు. అధికారులపై దాడి చేస్తే ఖండిచకుండా ఆహ్వానిస్తారా. కలెక్టర్ గ్రూప్ వన్ అధికారిని చంపే ప్రయత్నం జరిగిందా లేదా. ప్రజాస్వామికంగా మేము ముందుకు వెళ్తున్నాం. భయభ్రాంతులకు గురి చేస్తాం, యంత్రాంగాన్ని భయపెడతాం అంటే కరెక్టేనా. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోంది. బీఆర్ఎస్ , బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

## -18 నుంచి 25 వరకు దరఖాస్తుల స్వీకరణ

**తెలంగాణవీణ, హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మరోసారి సభ్యత్వ నమోదు చేపట్టాలని సొసైటీ కార్యవర్గం నిర్ణయించిందని పేర్కొన్నారు.ఈ మేరకు వారం రోజుల పాటు సభ్యత్వ నమోదు ఉంటుందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. స్థానిక వర్కింగ్ జర్నలిస్టుగా కనీసం ఐదేళ్ల సర్వీస్ ఆధారాలతో పాటు ప్రస్తుతం జర్నలిస్టుగా పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా మీడియా సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. వీటితో పాటు ఈ నెల 18 నుంచి 25వ తేదీ లోపల " గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" (%+తీమ్ఖ్‌వతీ ఎఎ జీశీబతీఋశ్రీఅరం హీూజ ఎశీబంఱఅస్త్ర ంశీఛఱవీఎ%) పేరిట రూ.1550 బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ),రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలోని టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198 లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయని, అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వానికి కావలసిన సర్వీస్ ఆధారాలు, డీడీ తీసుకుని వచ్చి దరఖాస్తు ఫారం నింపి సమర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. సర్వీస్ సీనియారిటీ కోసం మీ పూర్తి సర్వీసు సీనియారిటీ ఆధారాలు ఉంటే జత చేయాలని సూచించారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9100933723, 7799681212, 9393353519 లను సంప్రదించాలని కోరారు.

# కీసరగుట్టకు పొటెత్తిన భక్తులు...

**తెలంగాణవీణ, కీసర:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరగుట్టలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయానికి కార్తక శోభ సంతరించుకుంది. శుక్రవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు కీసర గుట్టకు పొటెత్తారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మార్మోగింది. భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. నగరంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు స్వయంగా పాల్గొని ప్రథమ పూజ ప్రత్యేక అభిషేకం నిర్వహించి, స్వామి వారి అనుగ్రహం అందుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరై, దీపారాధన, లక్ష్మీ పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.





# భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం పూజలు, సత్యనారాయణ వ్రతాలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తార్నాక. లాలాపేటలోని శివాంజనేయ దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అఖిల్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఇందులో మాజీ వార్డు కమిటీ మెంబర్ వంజరి వెంకటేష్ పాల్గొన్నారు. భక్తులు హాజరై ఆలయం ఆవరణలో దీపాలు వెలిగించారు.కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా తార్నాకలోని మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి నివాసంలో సత్యనారాయణ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో జరిగిన వ్రతంలో కార్తీక చంద్రారెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు కూర్చుని వ్రతం ఆచరించారు. అనంతరం అందరికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు బిజేపి నాయకులు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థి అదృశ్యం

**తెలంగాణ వీణ/ఓయూ:**



ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ లక్ష్మీనగర్కు చెందిన బ్యాగరీ నరేందర్(20) హబ్సిగూడలోని ఓమెగా డిగ్రీ కళాశాలలో డిగ్రీ 3వ సంవత్సరం చదువుతున్నాడు. హబ్సిగూడలోని సబ్ వే రెస్టారెంట్లో పని చేస్తున్నాడు. ఈనెల 8న ఉప్పల్లోని తన ఇంటి నుంచి తన తండ్రి సెల్ఫోన్ను తీసుకుని చెప్పాపెట్టకుండా బయటకు వెళ్లాడు. ప్రస్తుతం సెల్ఫోన్ స్విచ్ఎఫ్ ఉంది. స్నేహితుల వద్ద ఆరా తీయగా రెస్టారెంట్లో విధుల్లో ఉన్నప్పుడు చూసామని తెలిపారు. అయినా ఇప్పటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా యాదగిరి గుట్ట కొండ పైన పొటెక్కిన భక్త జనం.

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదద్రి కొండ పైన కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో పోటేత్తిన భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు పూజలు, అర్చనలు, అభిషేకాలు కార్తీక దీపాలు వెలిగించారు



# మిర్యాలగూడ వాసి నటుడు నిర్మాత మూసా అలీ ఖాన్ కు గ్లోబల్ స్టార్ అవార్డ్

**తెలంగాణ వీణ, హైదరాబాద్ :**

మిర్యాలగూడ నటుడు నిర్మాత సామాజిక వేత్త డాక్టర్ మూసా ఆలీఖాన్ కు మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి గ్లోబల్ స్టార్ అవార్డు ను హైద్రాబాద్ లో తెలంగాణ పరిషత్ సాంస్కృతిక హాల్ లో గురువారం అతిరథ మహారథుల సమక్షంలో తీసుకున్న అనంతరం నటుడు,నిర్మాత డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ ఈ సత్కారం ఈ గౌరవం కళాకారుల అభిమానం ఎన్నటికీ మరువలేనని ఇంకా బాధ్యతతో కళా రంగంలో తన వంతు కృషి చేస్తానని ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం గా భావిస్తు న్నానన్నారు.ఇంత గొప్ప కార్యక్రమం లో పాల్గొనడం గర్వంగా ఉందనీ,నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు సినిమా పిఆర్ ఓ లకు నాతోటి కళాకారులకు గాయనీ గాయకుల కు పుర ప్రముఖులకు సాహితీ ప్రియులకు సామాజిక మాధ్యమాల్లో నన్ను ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.










# గ్రామ సింహాల స్వైర విహారం

**తెలంగాణ వీణ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా కంగ్టి:-**

కంగ్టి మండలంలోని దేగుల్ వాడి గ్రామంలో ఉప్పరి గణపతి అను మేకల కాపరికి చెందిన మేక పిల్లలను తన ఇంట్లో ఉంచి మేకలు మేపటానికి శివారులో కెల్లిన తరుణంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వీధి కుక్కలు ఒకేసారి మేకపిల్లాలపై దాడి చేసి సుమారు 16 మేకపిల్లాలను హతమార్చినాయి.గతంలో కూడా చాలా సార్లు వివిధ రైతులకు చెందిన లేగదూడలను చంపిన సంఘటనలు లేక పోలేదు కావునా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మేకలను కోల్పోయిన భాధితునికి ప్రభుత్వం వెంటనే స్పందించి తక్కిన సహాయం అందించాలని కోరారు.



# ఆకట్టుకున్న కార్తీక దీపారాధన

**తెలంగాణ వీణ/తార్నాక:**

కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి పాత లాలాపేటలోని శివాంజనేయ దేవాలయంలో కార్తీక దీపారాధన మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అఖిల్ శర్మ నేతృత్వంలో శివలింగాన్ని దీపాలతో అలంకరించడంతో పాటు ఆలయ ప్రాంగణంలో లింగాకారంలో ఏర్పాటు చేసిన దీపాల వరుస ఎంతగానో ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దీపారాధన చేశారు.






# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట



**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

కార్తీకశుద్ధ పూర్ణిమ సందర్భంగా స్వామివారి ప్రధానాలయం నందు ఆకాశ దీపము, శ్రీ స్వామి వారి విష్ణు పుష్కరిణి నందు మరియు శివాలయం నందు కార్తీక దీపోత్సవ కార్యక్రమము నిర్వహించుట జరిగినది. కార్తీక పౌర్ణమి సందర్భంగా సంస్కృత కార్యక్రమములు నిర్వహించుట జరిగినది.







## కొండ పైన సాంస్కృతిక కార్యక్రమం...

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా స్వరలయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి వారిచే 108 అన్నమాచార్య సంకీర్తనల పల్లవులు తో భక్తి సంగీతంముతో పాటుగాకూచిపూడి నృత్య ప్రదర్శన అత్యద్భుతంగా నిర్వహించబడినది.

# కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.



# ఆడబిడ్డలపెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య కూతరు వివాహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆర్థిక సహాయం అందజేశారు.మోట కొండూరు మండలం మటూరు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు శివ సోదరి వివాహనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆర్థిక సహాయం అందజేశారు.





# శ్రీ ముత్యాలమ్మ ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవం ...

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

న్యూ బోయిన్ పల్లి లో ని బాపూజీ నగర్ లో ఇటీవల పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ముఖ ద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ లు హాజరయ్యారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆలయాల కమిటీ సభ్యులు దుర్గయ్య స్థానిక నేతలు భానుక మల్లికార్జున్,ముప్పిడి మధుకర్ ,సదానంద్ , ముఖేష్ యాదవ్, రమేష్, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్, క్రాంతి,బల్వంత్ రెడ్డి బీజేపీ శంకర్, శతదితరులు పాల్గొన్నారు.



# బి జె పి కేంద్ర మంత్రుల వల్లే నిధులు మంజూరు..

## కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరై అభివృద్ధి పనులు బిజెపితోనే సాధ్యమైందని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మూడు వందల కోట్లు నిధులు రిలీజ్ అయ్యాయని ఇంతకుముందు తాము బిజెపి మంత్రుల ద్వారా ప్రయత్నం చేయడం వల్ల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. కంటోన్మెంట్ లో గత పాలకులు కాకుండా తాము భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. కంటోన్మెంట్ రామన్న కుంట చెరువు , బొల్లారం , పికెట్, నుంచి డ్రైనేజీ వ్యవస్థ నేటి ఆధునిక అవసరాలకు అనుగుణంగా వాటిని మార్చి త్వరగాతిన పనులు చేపడతామని ఆయన వెల్లడించారు. ప్రజలకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్ దీపాలు, రోడ్లు ఆధునికరిస్తామని అన్నారు. ఇంతకుముందు కంటోన్మెంట్ ఉపాధ్యక్షుడిగా చేసిన వారు 500 కోట్ల బడ్జెట్ అంటే ఉలిక్కిపడేవారేవని తమ హాయాం లో ఇటువంటివి రెండు, మూడు సార్లు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించామని, అంకితభావంతో పనిచేస్తున్నామని రామకృష్ణ తెలిపారు.






# గ్రేటర్ హైదరాబాదు జలమండలి అధికారులు ప్రజా సమస్యల పై అశ్రద్ధ వహిస్తున్నారు

## జలమండలి ఎం డి గారు స్పందించాలి

**తెలంగాణ వీణ/హైదరాబాద్**

జలమండలి లో డివిజన్ లో ఉన్న సెక్షన్ లలో వాటర్ సప్లై మరియు సీవేరేజ్ కు సంబంధించిన సమస్యలను గత రెండు సంవత్సాలుగా మైంటేనెస్ పనులకు ఎ ఎం ఎస్ కాంట్రాక్టు కాలం కొన్ని డివిజన్ లలో ముగిసి పోయి నెల రోజులు గడుస్తున్న ఈరోజు వరకు ఎ ఎం ఎస్ ను ఎక్సటెన్సెన్ చేస్తారా లేక టెండర్స్ పెడుతారా అనేది క్లారిటీ లేదు ఎ ఎం ఎస్ ఐపోయి నెల రోజులు గడుస్తున్న హైదరాబాదు మెట్రో వాటర్ సప్లై సీవరేజ్ బోర్డు ఎం డి గారినుంచి కింది స్థాయి అధికారులకు క్లారిటీ లేదు అని నెల రోజులనుంచి ప్రజా సమస్యలు అలాగే ఉన్నాయి ఎ ఎం ఎస్ ఐపోయిన సబ్ డివిజన్ సెకన్లలో వాటర్ సప్లై అలాగే మురుగు నిరు సమస్యలు అలాగే పేరుక పోతున్నాయి ప్రజలు వాపోతున్నారు పై తెలిపిన వాటిని జలమండలి ఎం డి గారు త్వరగా స్పందించి నిర్ణయం తీసుకోవాలి లేనిచో ప్రజా సమస్యలు దినదిన్నానికి పెరుగుతూ ఉంటాయి అలా జరిగితే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారు.




# కార్తీక పున్నమి వెలుగులు నింపెను ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

కార్తీకమాసంలో ప్రతిరోజూ పర్వదినమే. అయితే ఈ మాసం నెలరోజులు చేసే పూజలన్నింటి కంటే కార్తీక పౌర్ణమి నాటి పూజకు ఫలితం అధికంమంటారు. అగ్నితత్త్వ మాసమైన కార్తీకంలో వచ్చే పౌర్ణమికి చంద్రుని విశేషంగా ఆరాధించాలని మన పూర్వులు చెబుతారు. చంద్రుని కొలవడంలో మానసిక చ్కెతన్యం, కుటుంబ శ్రేయస్సు, భార్యాభర్తల మధ్య సఖ్యత, సంతాన సౌభాగ్యం కలిగి ప్రశాంతత ఏర్పడుతుంది. అటువంటి కార్తీక పౌర్ణమి విశేషాలను తెలుసుకుందాం.కారీక్త పౌర్ణమి రోజున సంప్రదాయం ప్రకారం ఉదయమే పుణ్యస్త్రీలు మంగళ స్నానం ఆచరించి శుచియైన వస్త్రం ధరించి ఇంటి ముంగిట రంగవల్లులు దిద్ది, పార్వతీపరమేశ్వరులకు ఆహ్వానం పలుకుతూ ఇల్లంతా అలంకరించాలి. సూర్యోదయానికి పూర్వమే తులసికోట వద్ద 365 వత్తులను ఆవునేతితోగాని, కొబ్బరినూనెతోగాని, నువ్వులనూనెతో గాని తడిపి దీపాలను వెలిగించాలి. అలాగే బియ్యపిండితో చేసిన దీపాలను, ఉసిరికాయ దీపాలను కూడా సమర్పించాలి. పిమ్మట శివాలయానికి వెళ్ళి గుమ్మడి, కంద దుంప, తాంబూలాదులతో బ్రాహ్మణులకు దానమిచ్చి, నమస్కరించి వారి ఆశీర్వాదాన్ని పొందాలి. అరటి దొన్నెలో దీపాలను వెలిగించి పవిత్ర నదులలో, కాలువలో వదలాలి. ఈవేళ చాలా ప్రాంతాలలో నదీమతల్లికి పసుపు కుంకుమను సమర్పిస్తారు. ఈ దృశ్యం అత్యంత మనోహరంగా, కనులకింపుగా వుంటుంది. దీనివల్ల నదీమతల్లి సంతసించి సకల సంపదలు ప్రసాదిస్తుందని, సంపూర్ణ సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందని నమ్మకం. ఈ దినమంతా ఉపవసించి, సంధ్యాసమయంలో యధావిధిగా తిరిగి స్నానాదులు గావించి, కుటుంబ సౌఖ్యం, సౌభాగ్యం, ఐశ్వర్యం కోరుకుంటూ చంద్రునికి భక్తితో దీపాలు సమర్పించి వేడుకోవాలి. పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను ధనం, సౌభాగ్యం, ఆరోగ్యం, యశస్సునిమ్మని ప్రార్థించాలి. ఈరోజు శివాలయంలో ఈశ్వరునికి నవరసాలతో, పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. తదనంతరం లక్షపత్రి పూజ, లక్ష కుంకుమార్చనలను నిర్వహిస్తారు. ధాత్రీపూజను కూడా చేస్తారు. ఉసిరి చెట్టు లభ్యం కాకపోతే కనీసం ఉసిరి కొమ్మన్కెనా తులసి కోటలో వుంచి పూజిస్తే మంచిది. ఈ రోజు సంధ్యాసమయంలో శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహిస్తారు. ఎండుగడ్డితో తాడును తయారు చేసి ఆలయం ముంగిట తోరణంగా అమర్చి దానిని ఆవునేతి దీపంతో వెలిగిస్తారు. పార్వతీపరమేశ్వరులను పల్లకీలోనుంచి ఈ తోరణం నుండి మూడుసార్లు ఊరేగిస్తారు. ఆ పల్లకీని అనుసరించి శివనామ జపం చేస్తూ ప్రదక్షిణలు చేయడం వల్ల అనేక జన్మల నుండి చేసిన పాపాలన్నీ





పటాపంచలయి, ఆనందం కలుగుతుందని శాస్త్రవచనం.కార్తీక పూర్ణిమ నాడు శంకరుడు త్రిపురాసురుణ్ణి వధించిన రోజు. అందువలన ఈరోజును త్రిపుర పూర్ణిమ అని కూడా పిలుస్తారు. కార్తీకపురాణం ప్రకారం ఈరోజు దీపదానం, సాలగ్రామ దానం చేయాలి. దానధర్మాలు చేయాలి. ఇవి కోటిరెట్లు ఫలితాన్నిస్తాయని నమ్మిక. ఈ పౌర్ణమి రోజు అరుణాచల క్షేత్రంలో అఖండ జ్యోతి వెలిగిస్తారు. ప్రాముఖ్యత గలిగిన ఈ జ్యోతి దర్శనానికి అనేక రాష్ట్రాలనుండి భక్తులు వస్తారు. పౌర్ణమినాడు శ్రీ కృష్ణుని రాసలీలకు పెట్టినది పేరు. అందువలన ఈ రోజు శ్రీ కృష్ణ స్మరణ కూడా అత్యంత ఫలవంతమైనది. కార్తీకపౌర్ణమి నాడు కార్తికేయుడు తారాకాసుర సంహారం చేసినట్లు తెలుస్తోంది. అందువలన ఆయనకు కూడా విశేష పూజలు నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమినాడు తమిళులు నూత్న వధూవరులను పుట్టింటికి పిలిచి వారితో దీపారాధన చేయించి, సువాసినులకు దక్షిణ తాంబూలాలు ఇప్పిస్తారు. దీనివలన భవిష్యత్తు బంగారు బాటగా ఉంటుందని, తమ కుమార్తె వలన మరొక గృహం కాంతులీనుతుందని నమ్మకం.అత్యంత ఫలప్రదమైన ఈ కార్తీక పౌర్ణమిని భక్తి శ్రద్ధలతో ఆచరించి మన సంప్రదాయ విధివిధానాలను ముందు తరాలకు పదిలపరచి లోకక్షేమానికి కృషిచేద్దాం.

# మల్లాపూర్ ఎఫ్ సీఐ రోడ్డు లక్ష్మీ గణపతి దేవస్థానం లో అయ్యప్ప స్వాముల కోసం 50 రోజులపాటు అన్న ప్రసాద వితరణ

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

మల్లాపూర్ ఎఫ్ సి ఐ రోడ్డు లో గల శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం లో శ్రీ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వాములకు అన్నప్రాసద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 50రోజుల పాటు జరుగుతుందని అయ్యప్ప స్వామి సేవా సమితి ముఖ్య కార్యనిర్వాహకులు కోకూట్ల నర్సింహారెడ్డి, తన్నీరు గోవింద్ గురుస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కర్తలు పద్మారెడ్డిగారు, బొజ్జపవన్, రవీందరరెడ్డి,ప్రభాకరరెడ్డి,సాయలు యాదవ్, సమిరెడ్డి యాదగిరి, పరిశురాం తో పాటుపలూరు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.





# గాయపడిన మల్కాజిగిరి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం...

## బి ఆర్ ఎస్ నేత మేకల రాము యాదవ్

**తెలంగాణ ,వీణ, ,మల్కాజిగిరి..**

ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయాల పాలై ఈసీఐఎల్ లోని సూర్య ఆర్తో పెట్టిక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరి లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాసరావులు పరమర్శించారు. శుక్రవారం సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తన వంతు సహాయంగా 15 వేల రూపాయల ఆర్థిక సహాయంగా లక్ష్మారెడ్డికి అందజేశారు.



# ఆలయంలో నూతన హాల్ ప్రారంభం

## కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి..**

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం లల్వాని నగర్ లో వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఆంజనేయ స్వామి ఆలయం లో నూతన హాల్ నీ కాలనీ వాసులతో కలసి ప్రారంభించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే ఆలయంలో కార్తీక దీపారాధన చేశారు.ఈ సందర్భంగా వారు కార్పొరేటర్ మాట్లాడుతూ కార్తీక దీపం పరమేశ్వరుని స్వరూపంగా, ఈ దీప కాంతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని మహా శివున్ని వేడుకున్నట్లు, ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ ,మధులేటి , నరేష్,ఉమకంత,కృష్ణ,కృష్ణమూర్తి,నాగార్జున పాల్గొన్నారు...











# వాయు పూరి బస్ స్టాప్ ప్రధాన రహదారి రోడ్ ను పరిశీలన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి - సిఐ నరసింహ

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి..**



వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వాయుపూరి బస్ స్టాండ్ ఎదురుగా మెయిన్ రోడ్ దాటడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వచ్చిన పిర్యాదు కి వెంటనే స్పందించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ట్రాఫిక్ సిఐ నరసింహ తో కలిసి మెయిన్ రోడ్ ను పరిశీలించారు .. డివైడర్ మధ్యలో ప్రజలు దాటుటకు ఇచ్చిన గ్యాప్ కొంచెం వెడల్పు పెంచాలని, రంబుల్ ట్రిప్స్ (స్పీడ్ బ్రేకర్స్) రోడ్డు డేట్ వద్ద ఇరువైపులా వేయాలి అని, అవి వేస్తే వచ్చే వాహనాలు కొంచెం స్లో అవుతాయని సీఐ కి చెప్పడం జరిగిందన్నారు.అలాగే వాయుపురి సుమంగళి ఫంక్షన్ హాల్ లైన్ లో కొంతకాలంగా అక్కడ ఉన్నటువంటి మెకానిక్ షాప్స్ వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడముతో ఆర్టీసీ బస్సులకు ఇబ్బంది కలుగుతుందని, ఆర్టీసీ అధికారులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం తో వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడ ఉన్న అక్రమ పార్క్ చేసిన వాహనాలను తొలిగించాలని ట్రాఫిక్ సిబ్బంది దృష్టికి తీసుకురావడం తో , వారు అక్కడి వాహనాలను తొలిగించి, అక్కడి మెకానిక్ షాప్ ఓవనర్స కు, బస్సులకు, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండాలి చెప్పడం జరిగిందని అన్నారు కాకతీయనగర్ గౌరి శంకర్ అపార్టుమెంట్స్ మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ ఇబ్బందికి గురి అవుతున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కార్పొరేటర్, సీఐ ని అక్కడికి తీసుకొని వెళ్లి పరిశీలించారు. స్పందించిన ట్రాఫిక్ సిబందికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, సాయి సురేష్ ,శ్రీకాంత్,వెంకటేష్ , జగదీష్ చారీ,పంజా శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు..

మొదటిపేజీ తరువాయి

# వారిది ఔరంగజేబ్ ఫ్యాన్స్ క్లబ్

**ముంబై,నవంబర్15(తెలంగాణ వీణ):**

మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడి(ఎంవిఏ)ని 'ఔరంగ్ జేబ్ ఫ్యాన్ క్లబ్' అని కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అంతేకాక వీర్ సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేను దమ్ముంటే ప్రశంసించాలని రాహుల్ గాంధీకి సవాలు విసిరారు. 'ఉద్ధవ్ గారు, ఒకవేళ మీకు దమ్ముంటే వీర్ సావర్కర్, బాలాసాహెబ్ మీద రెండు మంచి మాటలు రాహులు గాంధీతో అనిపించండి' అన్నారు. మహారాష్ట్రలోని హింగోలిలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. నవంబర్ 20 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు ఆయన ఈ విషయం చెప్పారు.'రాహుల్ బాబా కాంగ్రెస్ పార్టీ కశ్మీర్ లో 370 ఆర్టికల్ తిరిగి తీసుకొస్తామని తీర్మానం చేసింది. జాగ్రత్తగా విను, నువ్వే కాదు?నీ నాలుగో తరం కూడా తీసుకురాలేదని షా తెలిపారు. ఇదిలావుంటే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలవేళ.. ప్రచారంలో పాల్గొనే నేతల బ్యాగులు, హెలికాప్టర్లలో తనిఖీల పరంపర కొనసాగుతోంది. తాజాగా హింగోలి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారం కోసం వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారు. ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించిన ఆయన.. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఎన్నికల ప్రచారం కోసం ఇక్కడకు వచ్చిన క్రమంలో నా హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారు. నిష్పక్షపాత, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థను భాజపా విశ్వసిస్తోంది. ఇందుకు మనమంతా సహకరించాలి. ప్రపంచంలో శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్‌ను కొనసాగించడంలో మన బాధ్యతలను నిర్వర్తించాలి' అని అమిత్ షా పేర్కొన్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే బ్యాగులను ఎన్నికల అధికారులు పలుమార్లు తనిఖీ చేయడం ఇటీవల చర్చనీయాంశమైంది. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకున్నారంటూ ఎన్నికల అధికారుల తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు. దాంతో ఇది సాధారణ ప్రక్రియే అంటూ ఈసీ కూడా క్లారిటీ ఇచ్చింది. అప్పటి నుంచి బ్యాగులు, హెలికాప్టర్ల తనిఖీల పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బ్యాగులను అధికారులు తనిఖీ చేశారు. మహారాష్ట్రలో నవంబర్ 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# నిధుల కొరతతో స్కూల్ నిర్మాణాన్ని ఆపేయడం సిగ్గుచేటు.

## తక్షణమే 30 కోట్ల నిధులను విడుదల చేయాలి- కాంపల్లి శ్రీనివాస్- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి.

**తెలంగాణ వీణ/ఓయూ:**

నిధుల కొరతతో సీతాఫల్మండిలోని విద్యాసంస్థల భవన నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడం సిగ్గుచేటని కాంపల్లి శ్రీనివాస్ విమర్శించారు.

నిధుల కొరతతో నిలిచిపోయిన స్కూల్ నిర్మాణానికి కేటాయించిన 30 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ బృందం ఆగిపోయిన నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ స్కూల్లో చదువుతున్న వందలాది మంది విద్యార్థులను వేరువేరు ప్రాంతాల విద్యాసంస్థలకు చేర్చడం ద్వారా అక్కడ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేక షిఫ్టులవారీగా తరగతులను నిర్వహిస్తామన్నారు దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యే ప్రమాదం నెలకొని ఉన్నది కావున

యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అనేకసార్లు ప్రభుత్వ విద్య బలోపేతం కొరకై పెద్దపీట వేశామని విద్యారంగానికి అధికనిధులు కేటాయించామని చెబుతున్నారు. కానీ ఆ మాటలని కేవలం పేపర్ కు మాత్రమే పరిమితమయ్యాయి క్షేత్రస్థాయిలో మాత్రం విద్యారంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సీతాఫల్మండి స్కూల్ నిర్మాణాన్ని కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేసి వేగంగా నిర్మాణాన్ని చేపట్టి ప్రభుత్వ విద్య పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల వివిధ రాజకీయ,



ప్రజా సంఘాల ను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలి వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు స్కూల్ నిర్మాణానికి కేటాయించిన 30 కోట్ల నిధుల విడుదల కొరకు ఎమ్మెల్యే గారు చొరవ తీసుకొని వేగవంతంగా నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వరలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలోసీపీఐ నేత కొమురెల్లి బాబు, సోమయ్య, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా,ఓయూ అధ్యక్షులు చైతన్య యాదవ్, లెనిన్ మరియు గువ్వల మల్లేష్, నాగరాజు, శ్రీహరి, యాకయ్య, రమేష్, రవి, రవికాంత్, యాదగిరి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం

**డియోఘర్, నవంబర్ 15(తెలంగాణ వీణ):**

ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. జార?ండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని, తిరిగి ఢిల్లీకి వచ్చే సమయంలో విమానంలో టెక్నికల్ స్నాగ్ ఏర్పడింది. జార?ండ్ డియోఘర్‌లో ఈ ఘటన జరిగింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్దే వరకు విమానం అక్కడే ఉంటుంది. దీంతో ప్రధాని ఢిల్లీకి తిరిగి రావడం ఆలస్యం కానుంది. గిరిజనుల ఐకాన్ బిర్సా ముండా వార్షికోత్సవాన్ని జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకునేందుకు, దీంతో పాటు నవంబర్ 20న జార?ండ్ రాష్ట్రంలో జరగబోయే రెండో విడత అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ రోజు ప్రధాని మోడీ రెండు ర్యాలీల్లో ప్రసంగించారు.

# పినాకా రాకెట్ లాంచర్‌ను పరీక్షించిన డీఆర్‌డీఓ

**న్యూఢిల్లీ, నవంబర్ 15 (తెలంగాణ వీణ):**

పినాకా రాకెట్ లాంచర్‌ను శుక్రవారం డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ప్రపంచవ్యాప్తంగా ఆ వెపన్ సిస్టమ్‌కు డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్ సిస్టమ్‌ను డీఆర్డీవో డెవలప్ చేసింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజ్, కచ్చితత్వాన్ని, స్థిరత్వాన్ని, ఫైరింగ్ రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ రిక్వైర్మెంట్స్ ట్రయల్స్‌లో భాగంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను టెస్ట్ చేశారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లను ఫైరింగ్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణ శాఖ ఊతం ఇస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వెపన్ సిస్టమ్‌పై ఆసక్తి చూపుతున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్ పై ఫ్రాన్స్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను పోల్చుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో పినాకా ఎగుమతి రికార్డు సృష్టించనున్నది. ఆర్మేనియా తొలుత వీటి కోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉన్నది. మరికొన్ని వారాల్లో ఆ సిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్లు ఫ్రాన్స్ తెలిపింది. శివుడి విల్లును పినాకం అని పిలుస్తారు. ఆ పేరుతో రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేశారు. భారత ఆర్మీ వద్ద ఉన్న రష్యన్ గ్రాడ్ బీఎం-12కు రీప్లేస్మెంట్‌గా ఈ రాకెట్ సిస్టమ్‌ను తయారు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో దీన్ని వినియోగించారు. వ్యూహాత్మకంగా ఎత్తు ప్రదేశాల్లో ఉన్న పాకిస్థాన్ స్థావరాలను పికానా సిస్టమ్ ద్వారా పేల్చివేశారు. ఆర్మమెంట్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఈ పినాకా రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేసింది. మల్టీ బారల్ రాకెట్ సిస్టమ్‌లో రెండు పాడ్స్ ఉంటాయి. వీటిల్లో ఆరేసి రాకెట్లను నింపుతారు. ఆ తర్వాత కేవలం 44 సెకన్లలోనే ఆ 12 రాకెట్లను ఫైర్ చేస్తారు. 700 %ఇ% 500 మీటర్ల ఏరియా ఆ ఫైరింగ్‌తో నేలమట్టం అవుతుంది. ఆ సిస్టమ్‌లో ఉన్న బ్యాటరీ మొత్తం 72 రాకెట్లను ఫైర్ చేయగలదు.



# గిరిజన శాఖలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలి

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

గిరిజన శాఖలో పనిచేస్తున్న 2349 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ లంబాడి హక్కుల పోరాట సమితి, ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ ప్రొ. కొదండరాంకు వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజన సంక్షేమ గురుకులంలో 491 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు 24 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804, గిరిజన సహకార సంస్థల్లో 91 మంది పనిచేస్తున్నారని వీరిని గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని హామినిచ్చి మోసం చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ శాఖలో వందకు వంద శాతం గిరిజన భోదనేతర, భోదన కాంట్రాక్టు పద్దతిపై ఉద్యోగం చేసున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిసెంబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోదండరాంను వారు కోరారు. ఎమ్మెల్సీకి వినతిపత్రాన్ని అందజేసిన వారిలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరాపూల్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, నంగార బేరి జాతీయ కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య, కొర్ర దీపాల్ నాయక్, లింగమల్ల కళ్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ కరపత్రాన్ని ప్రొ. కోదండ రాం విడుదల చేశారు.













తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
# క్రీడలు
16 శనివారం నవంబర్ 2024







బోర్డర్ %-% గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ ఐదు టెస్టు మ్యాచ్ ల సిరీస్ ఆడబోతుంది. ఇప్పటికే అక్కడికి చేరుకున్న టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా జట్టుతో పాటు ఉన్నారు. ఆసీస్‌పై 4-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంటేనే భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకొనే ఛాన్స్ ఉంటుంది. ఈ క్రమంలో జియో సినిమా ఓటీటీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న కోచ్ గౌతమ్ గంభీర్ కు ఓ ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. ఆ ప్రశ్న.. ప్రస్తుత భారత జట్టులో యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, శుభ్ మన్ గిల్ కాకుండా సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ లలో రోజంతా ఆడే సామర్థ్యం కలిగిన ప్లేయర్లు ఎవరు అని గంభీర్ ను అడిగారు. రోజంతా అంటే 11 గంటలు దాదాపు నాలుగు సెషన్ల పాటు బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. అలా చేస్తే ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించడం ఈజీ అవుతుంది అని క్వశ్చన్ వచ్చింది. ఈ క్రమంలో 11 గంటలు బ్యాటింగ్ చేసే బ్యాటర్ విషయంలో గంభీర్ ఆసక్తికర ఆన్సర్ ఇచ్చాడు. టాప్ -7లోని బ్యాటర్లంతా ఆడగలరు అని చెప్పుకొచ్చాడు. కాగా, భారత స్టార్ ద్వయం రోహిత్, విరాట్ కోహ్లీ ఫామ్‌పై ఆసీస్ మాజీ సారథి రికీ పాంటింగ్ చేసిన వ్యాఖ్యలకు టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ కౌంటర్ ఇచ్చినట్లైంది. ఇప్పుడు దానిపై ఆసీస్ మాజీ క్రికెటర్ బ్రాడ్ హడిన్ రియాక్ట్ అయ్యారు. మాపై మానసికంగా పైచేయి సాధించేందుకు గంభీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశాడు.. కోచ్‌గా ఆటగాళ్లకు సపోర్టుగా నిలవొచ్చు. కానీ, అలాంటి కామెంట్స్ చేయాల్సిన అవసరం లేదన్నారు. అలా కాకుండా మాపై వ్యూహాలు రెడీ చేసుకోవాలన్నారు. గతంలో ఏమైందో తెలుసు అని బ్రాడ్ హడిన్ పేర్కొన్నారు.

## టాప్ -7లోని బ్యాటర్లంతా 11 గంటల పాటు ఆడగలరు

### టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్

## దులిప్ సమరవీరాపై బోర్డు పదేళ్ల పాటు నిషేధం


నవంబర్ 22 నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈసారి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఆతిథ్యమివ్వడానికి ఆస్ట్రేలియా సిద్ధమైంది. అయితే సిరీస్ ప్రారంభానికి ముందే క్రికెట్ ఆస్ట్రేలియా భారీ చర్య తీసుకుంది. దులిప్ సమరవీరా పై బోర్డు పదేళ్ల పాటు నిషేధం విధించింది. దులీప్ సమరవీర ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. మహిళా క్రీడాకారిణితో అనుచితంగా ప్రవర్తించినందుకు సమరవీరపై నిషేధం విధించినట్లు తెలుస్తోంది. గతంలో క్రికెట్ ఆస్ట్రేలియా సమరవీరపై 20 ఏళ్ల పాటు నిషేధం విధించింది. అతను విక్టోరియాలో పనిచేస్తున్నప్పుడు వ్యక్తిగత కోచ్‌గా ఉన్నప్పుడు ఈ సంఘటన జరిగింది. అయితే సమరవీర ఈ వాదనను ఖండించారు. విచారణలో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు సమరవీర 2044 వరకు ఆస్ట్రేలియాకు తిరిగి రాలేరు. అప్పటికి ఆయన వయసు 72 ఏళ్లు అవుతుంది. సెప్టెంబరులో క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిక్ కమిన్స్ సమరవీర ప్రవర్తన పూర్తిగా ఖండించదగినదిగా అభివర్ణించారు. సమరవీర 1993- 1995 మధ్య శ్రీలంకకు ప్రాతినిధ్యం వహించాడు. దీని తర్వాత అతను కోచింగ్ ప్రపంచంలో చురుకుగా మారాడు. ఆయన 2015లో మహిళల బిగ్ బాష్ లీగ్ మొదటి సీజన్ నుండి స్టార్స్ కోచ్‌గా వ్యవహరించాడు. అతను ఈ సంవత్సరం విక్టోరియాకు తాత్కాలిక ప్రధాన కోచ్‌గా కూడా పనిచేశాడు. 52 ఏళ్ల సమరవీర 1993లో వెస్టిండీస్‌పై శ్రీలంక తరపున టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అతను శ్రీలంక తరపున 7 టెస్టు మ్యాచ్‌ల్లో 15.07 సగటుతో 211 పరుగులు చేశాడు. కాగా మాజీ ఆటగాడు 5 వన్డే మ్యాచ్‌ల్లో 91 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సమరవీర పెద్దగా రాణించలేకపోయాడు. కానీ దేశవాళీ క్రికెట్‌లో మాత్రం చాలా సందడి చేశాడు. అతను 136 టెస్టు మ్యాచ్‌ల్లో 39.18 సగటుతో 7210 పరుగులు చేశాడు. 66 లిస్ట్ %ూ% మ్యాచ్‌లలో అతను 33.83 సగటుతో 1658 పరుగులు చేశాడు. 16 సెంచరీలు కాకుండా ఫస్ట్ క్లాస్‌లో అతని పేరు మీద 34 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే లిస్ట్ %ూ%లో అతను 3 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు చేశాడు.



## ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు

### రంజీ ట్రోఫీలో చరిత్ర సృష్టించిన అన్షుల్ కాంబోజ్

హర్యానా స్టార్ ఫాస్ట్ బౌలర్ అన్షుల్



**కాంబోజ్ ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్‌లో కేరళపై ఒక ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు పడగొట్టి అద్వితీయమైన ఫీట్ సాధించాడు. శుక్రవారం లాహ్లీలోని చౌదరి బన్సీ లాల్ క్రికెట్ స్టేడియంలో కేరళ, హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఫాస్ట్ బౌలర్ ఈ అద్భుతం నమోదు చేశాడు. రంజీ ట్రోఫీలో ఒక ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా అన్షుల్ కాంబోజ్ 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. 23 ఏళ్ల బౌలర్ కేరళ బ్యాటర్స్ ను కేవలం 49 పరుగులు ఇచ్చి 10 వికెట్లు తీసుకున్నాడు. అన్షుల్ కాంబోజ్ అద్భుతమైన స్పెల్‌తో కేరళ మొదటి ఇన్నింగ్స్‌లో 291 పరుగులకు ఆలౌటైంది. రంజీ ట్రోఫీ చరిత్రలో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్ ప్రేమంగుసు మోహన్ ఛటర్జీ. ఆయన 1956-57 సీజన్‌లో బెంగాల్ తరపున రికార్డు సృష్టించాడు. 1985-86 ఎడిషన్‌లో విదర్భతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ తరపున ప్రదీప్ సుందరం ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు పడగొట్టాడు. ఓవరాల్‌గా, ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 10 వికెట్లు తీసిన ఆరో భారత బౌలర్‌గా కాంబోజ్ నిలిచాడు. ఈ జాబితాలో వెటరన్ లెగ్ స్పిన్నర్లు అనిల్ కుంబ్లే, సుభాష్ గుప్తే, దేబాశిష్ మొహంతీలు కూడా ఉన్నారు**

## టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన టిమ్ సౌథీ

న్యూజిలాండ్ స్టార్ పేసర్, మాజీ కెప్టెన్ టిమ్ సౌథీ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తో టెస్టు సిరీస్‌కు ముందు తన సారథ్యానికి గుడ్‌బై చెప్పేశాడు. తాజాగా టెస్టు ఫార్మాట్‌కే వీడ్కోలు పలికేందుకు రెడీ అయ్యాడు. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరగనున్న సిరీసే చివరిదని అతడు పేర్కొన్నాడు. హామిల్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో మూడో టెస్టు మ్యాచ్ జరగ నుంది. అక్కడే తన ఆఖరి మ్యాచ్‌ను టిమ్ సౌథీ ఆడనున్నారు. కివీస్ తరపున 104 టెస్టులు ఆడిన సౌథీ 2,185 రన్స్ చేశారు. బౌలింగ్‌లో 385 వికెట్లు తీసుకున్నాడు. 161 వన్డేల్లో 742 పరుగులు, 221 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయంగా 125 టీ20లు ఆడిన టీమ్ సౌథీ 303 రన్స్, 164 వికెట్లు తీశాడు. ఐపీఎల్‌లోనూ 54 మ్యాచుల్లో 120 పరుగులు, 47 వికెట్లు పడగొట్టాడు. కాగా, న్యూజిలాండ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం ఎప్పటికీ గౌరవమే అని టీమ్ సౌథీ తెలిపారు. చిన్నప్పటి నుంచి అదే కలతో పెరుగుతూ వచ్చాను.. నా కల సాకారం చేసుకోగలిగా.. నా హృదయంలో టెస్టు క్రికెట్‌కు ప్రత్యేకమైన స్థానం ఉంది అని చెప్పుకొచ్చారు. నా టెస్టు కెరీర్ ప్రారంభమైన జట్టుపైనే చివరి మ్యాచ్ ఆడబోతుండటం ఆసక్తికరమైన విషయం అని సౌథీ అన్నారు. మూడు స్టేడియాలు నాకెంతో స్పెషల్.. అందులో హామిల్టన్ మైదానంలో నా చివరి మ్యాచ్ ఆడాలని అనుకుంటున్నాని టీమ్ సౌథీ వెల్లడించాడు. అయితే, టిమ్ సౌథీ బౌలర్‌గానే కాకుండా.. బ్యాటింగ్‌లోనూ కీలకమైన ఇన్సింగ్స్ లు ఆడాడు. టెస్టుల్లో అత్యంత వేగంగా 2000ం రన్స్ చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచారు. ఇంగ్లండ్ బ్యాటర్ డకెట్ (2,293 బంతులు) ఈ ఘనతను సాధించక ముందు వరకు సౌథీనే (2,418 బంతులు) తొలి స్థానంలో ఉండేవారు. ఇక, టెస్టుల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆరో ఆటగాడు సౌథీ.. ఇప్పటి వరకు అతడు మొత్తం 93 సిక్స్‌లు బాదాడు. అతడు అత్యధిక వ్యక్తిగత స్కోరు 77 పరుగులు నాటౌట్. కివీస్ తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్ టీమ్ సౌథీ. అలాగే, టెస్టుల్లో అతడు 385 వికెట్లు తీసుకున్నాడు. రిచర్డ్ హ్యాడ్లీ (431) తర్వాత సౌథీ కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో 3 టెస్టుల సిరీస్‌లో ఆడనున్న సౌథీ 400ం వికెట్ల క్లబ్‌లోకి చేరే ఛాన్స్ ఉంది.

## కేఎల్ రాహుల్‌కు గాయం



**ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా జట్టు ఇంట్రాస్క్వాడ్‌తో వార్మప్ మ్యాచ్ బరిలోకి దిగింది. భారత్ ఏ టీమ్‌తో బ్యాటర్లు, బౌలర్లుగా విడిపోయి మ్యాచ్ ఆడింది. పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉండటంతో భారత బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం. ఇక, పెర్త్‌లోని డబ్ల్యూఏసీఏలో ఈరోజు (శుక్రవారం) ఉదయం కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. కుడి మోచేతికి బంతి బలంగా తాకడంతో ఇబ్బంది పడ్డాడు. వెంటనే ఫిజియోథెరపిస్ట్ వచ్చి ప్రాథమిక చికిత్స చేయగా.. నొప్పి తగ్గకపోవడంతో మైదానాన్ని వీడాడు. దీంతో పెర్త్ టెస్టులో అతడు ఆడటంపై అనుమానాలు రేగాయి. దీనిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.అయితే, కేఎల్ రాహుల్ గాయం తీవ్రంగా ఉంటే భారత్‌కు ఓపెనింగ్‌లో సమస్య తలెత్తే అవకాశం ఉంది. కాగా, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సిరీస్ ఆరంభ మ్యాచ్‌కు దూరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలి టెస్టు మ్యాచ్‌ల్లో ఫామ్‌తో సతమతమవుతున్న రాహుల్‌కి రోహిత్ గైర్హాజరీలో జైస్వాల్‌తో కలిసి భారత బ్యాటింగ్‌ను నడిపించే బాధ్యతను ఉంది. కానీ, అతని గాయం ఇప్పుడు జట్టు మేనేజ్‌మెంట్‌కు ఇబ్బందులను కలిగిస్తుంది. ఇలాంటి పరిస్థితిలో యశస్వీ జైస్వాల్ కు బ్యాకప్ ఓపెనర్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్ ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. కాగా, ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్‌లో భారత సీనియర్ బ్యాటర్లు బాగా ఇబ్బంది పడుతున్నారు. కేఎల్ రాహుల్ గాయం కారణంగా గ్రౌండ్ నుంచి బయటకు వెళ్లగా.. విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ త్వరగా అవుట్ అయ్యారు. జైస్వాల్ 15 రన్స్, రిషబ్ 19 పరుగులు చేసి డగౌట్ కు చేరగా.. విరాట్ (15) ఔటైన వెంటనే నెట్స్‌లోకి వెళ్లి.. ప్రాక్టీస్ మొదలు పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. భారత యువ పేసర్లు ముకేశ్ కుమార్, నితీశ్ రెడ్డి, సైని కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినట్లు బీసీసీఐ తెలిపింది.**



సౌతాఫ్రికా గడ్డపై సంచలన ప్రదర్శన కనబరుస్తున్న టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్.. ఆల్‌టైమ్ రికార్డ్స్‌పై కన్నేసాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లో అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్ సింగ్.. ఇప్పటికే అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు సాధించిన భారత పేసర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు భువనేశ్వర్ కుమార్‌లను అర్ష్‌దీప్ సింగ్ అర్ష్‌దీప్ సింగ్ సాధించాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లో రెండు గెలిచిన టీమిండియా.. సిరీస్ విజయంపై కన్నేసింది. శుక్రవారం రాత్రి 8.30 గంటలకు ప్రారంభమయ్యే నాలుగో టీ20లో ఆతిథ్య సౌతాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్‌కు సిరీస్ దక్కనుంది. ఓడితే మాత్రం సమం కానుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తినెలకొంది. అయితే చివరి టీ20లో అర్ష్‌దీప్ సింగ్ 5 వికెట్లు తీస్తే రెండు ఘనతలను తన ఖాతాలో వేసుకోనున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అర్ష్‌దీప్ సింగ్ ఇప్పటివరకు 59 మ్యాచ్‌లు 92 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా.. తొలి పేసర్‌గా కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. 80 మ్యాచ్‌ల్లో చాహల్‌ఈ ఫీట్ సాధించాడు. సౌతాఫ్రికాతో చివరి మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ 5 వికెట్లు తీస్తే చాహల్‌ను అధిగమిస్తాడు. అంతేకాకుండా అంతర్జాతీయ టీ20ల్లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా గుర్తింపుపొందుతాడు. ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్ పేరిట ఉంది. అతను 2022లో 32 మ్యాచ్‌లు ఆడి 37 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది అర్ష్‌దీప్ సింగ్ 17 మ్యాచ్‌లు ఆడి 33 వికెట్లు తీసాడు. సౌతాఫ్రికాతో జరిగే నాలుగో టీ20నే ఈ ఏడాది టీమిండియా ఆఖరి టీ20. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఐదు వికెట్ల ఘనతను అందుకుంటే భువీ రికార్డును అధిగమిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్ 2022లో 33, 2023లో 26 వికెట్లు తీసాడు.

## ఆల్‌టైమ్ రికార్డ్స్‌పై కన్నేసిన అర్ష్‌దీప్ సింగ్




# సూర్య 44పై ఎంతో ఎక్జయిటింగ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు డైరెక్ట్ చేస్తున్న సూర్య 44. ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఓ ఇంటర్వ్యూలో కార్తీక్ సుబ్బరాజు క్లారిటీ ఇచ్చేశాడు. సూర్య 44 గ్యాంగ్‌స్టర్ మాత్రమే కాదు. ఇది చాలా యాక్షన్ పార్ట్‌తో కూడిన ప్రేమకథ. సూర్య అండ్ పూజా హెగ్డే లాంటి నటీనటులతో లవ్ స్టోరీ చేస్తున్నానని చాలా ఎక్జయిట్ అయ్యానంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ సినిమా ఎలా ఉండబోతుందో చెప్పకనే చెబుతూ సినిమా క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా.. పాపులర్ మాలీవుడ్ యాక్టర్ జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానిక ఇసంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సూర్య హెూంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నారు. ఈ చిత్రాన్ని మేకర్స్ 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు . ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే అండమాన్ ఐలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసిన టీం.. పోర్ట్ బ్లెయిర్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు సూర్య, పూజాహెగ్డేపై వచ్చే సాంగ్స్‌ను చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్.

## హాయ్.. నేను రానా దగ్గుబాటి.. ట్రైలర్ షో విడుదల

టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి కాంపౌండ్ నుంచి టాక్ షో సందడి చేయబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ది రానా దగ్గుబాటి షో ట్రైలర్‌ను విడుదల చేశారు. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ ఇంట్రో మొదలుపెట్టాడు రానా. ఆ తర్వాత షోలోకి గెస్టులుగా నాగచైతన్య, శ్రీలీల, సిద్దు జొన్నలగడ, నాని, ప్రియాంకా ఆరుళ్ మోహన్, ఎస్ఎస్ రాజమౌళి, తేజ సజ్జా దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్లు ఎంట్రీ ఇచ్చారు. స్టార్ సెలబ్రిటీలతో టాక్ షో ఉండబోతున్నట్టు రానా తెలియజేశాడు. రానా అండ్ సెలబ్రిటీల స్టైల్‌లో సాగే ఈ సిరీస్ నవంబర్ 23న అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. ఫిల్టర్ చేయని, స్క్రిప్ట్ లేని.. మరిచిపోలేనిది.. అంటూ విడుదల చేసిన ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతోంది. రానా చేయబోయే షోలో రొటీన్ అంశాలే ఉండబోతున్నాయా.. ? లేదా ప్రేక్షకులకు కొత్త యాంగిల్ ఏమైనా చూపించడబోతున్నాడా..? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.




# దేవర-2పై అనుమానాలొద్దు

ఎన్టీఆర్ 'దేవర' సినిమా థియేటర్ రిలీజ్ 50 రోజులు పూర్తి చేసుకుంది. ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత థియేటర్‌లలో రన్ అయ్యి 50 రోజులు పూర్తి చేసుకున్న 'దేవర' సినిమా అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ.500 కోట్లకు పైగా వసూళ్లు చేసిందని సమాచారం అందుతోంది. టాలీవుడ్ టాప్ చిత్రాల జాబితాలో నిలిచిన 'దేవర' సినిమాకు పార్ట్ 2 అవసరం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ, హీరో ఎన్టీఆర్ సైతం అదే ఫీల్ అవుతున్నారేమో అంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం ఆ ప్రచారంను తిప్పి కొడుతున్నారు. రూ.500 కోట్ల వసూళ్ల సాధించిన సూపర్ హిట్ సినిమాకి సీక్వెల్ చేయకుండా ఎలా వదిలేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.




## థియేటర్ దగ్గర స్టెప్పులేసిన పుష్ప యాక్టర్

పుష్ప ది రైజ్ సినిమాలో జాలిరెడ్డి పాత్రతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫేం సంపాదించాడు కన్నడ యాక్టర్ ధనుంజయ. కన్నడలో సూపర్ పాపులర్ అయిన ఈ టాలెంటెడ్ యాక్టర్ ఓ థియేటర్ ముందు అభిమానులతో కలిసి డ్యాన్స్ చేశాడు. ఇంతకీ స్పెషల్ ఏంటనే కదా మీ డౌటు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ నటించిన యాక్షన్ థ్రిల్లర్. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ స్క్రీనింగ్ సందర్భంగా బెంగళూరులోని నర్తకి థియేటర్ వద్ద ధనుంజయ అభిమానులతో కలిసి డ్యాన్స్ చేసిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ధనుంజయ ప్రస్తుతం సీక్వెల్ పుష్ప 2 ది రూల్‌లో నటిస్తుండగా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ధనుంజయ మరోవైపు సత్యదేవ్‌తో కలిసి నటిస్తోన్న చిత్రం జీబ్రా. ఈ మూవీ నవంబర్ 22న థియేటర్లలో సందడి చేయనుంది. శివ రాజ్ కుమార్‌కు తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ రాంచరణ్ ఆర్‌సీ 16లో, విజయ్ దళపతి 69లో కీ రోల్స్‌లో నటిస్తున్నాడు.



## కుబేర పోస్టర్ విడుదల కీలక పాత్రలో అక్కినేని నాగార్జున

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం కుబేర. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా కుబేర గ్లింప్స్ అప్‌డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. గ్లింప్స్‌ను ఇవాళ సాయంత్రం 5:31 గంటలకు విడుదల చేయనున్నట్టు ప్రకటిస్తూ.. షేర్ చేసిన లుక్‌లో ధనుష్, అపార్ట్‌మెంట్స్, బిల్డింగ్స్, నోట్లను చూడొచ్చు. ఈ లుక్ గ్లింప్స్, సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అంటూ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. కుబేరలో పాపులర్ బాలీవుడ్ యాక్టర్ జిమ్ సర్బ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన జిమ్ సర్బ్ పాత్ర లుక్‌లో.. స్టైలిష్ సూట్‌లో నోట్ల కట్టల మధ్య నిల్చొని ఆసక్తిని రేకెత్తిస్తున్నాడు.

# నయన ప్రేమకథ అలా మొదలైంది..?

అగ్ర నాయిక నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్‌స్టార్ అని గర్వంగా పిలుచుకుంటారు. బుల్లితెర ప్రయోక్తగా కెరీర్‌ను మొదలుపెట్టి అగ్ర కథానాయికగా ఎదిగిన ఆమె ప్రయా ణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ నేపథ్యంలో 'నయనతార: బీయాండ్ ది ఫెయిరీటేల్' పేరుతో ఆమె విజయ వంతమైన సినీ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రూపొం దిన డాక్యుమెంటరీ త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఇందులో ఆమె వ్యక్తిగత, సినీ జర్నీకి సంబంధించిన అనేక ఆసక్తి కరమైన అంశాలను పొందు పరిచారు. తమిళ దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయనతార ప్రేమాయణం, పెళ్లి వరకు సాగిన వారి ప్రయాణాన్ని కూడా ఈ డాక్యు మెంటరీలో వివరిం చారని తెలిసింది. ఈ సంద ర్భంగా విఘ్నేష్ శివన్‌తో తాను ప్రేమలో పడిన క్షణాలను నయన తార గుర్తు చేసు కుంది. విఘ్నేష్‌శివన్ దర్శ కత్వం వహించిన 'నానుమ్ రౌడీ దాన్' (2015) సెట్స్‌లో తొలిసారి వీరిద్దరూ కలుసు కున్నారు. నయనతార మాట్లాడుతూ 'పాండిచ్చేరి లోని ఓ మారుమూల ప్రాంతం లో షూటింగ్ పెట్టారు. విజయ్ సేతుపతి మీద సీన్స్ షూట్ చేస్తున్నారు. అప్పుడే నేను దూరంగా విఘ్నేష్ శివన్‌ను గమనించా. మోముపై చెరగని చిరునవ్వు, సన్నివేశాన్ని వివరించే శైలి, దర్శకుడిగా అతని ప్రత్యేకమైన పనితీరు నన్ను ఆకట్టుకుంది. ఆ క్షణంలోనే అతని ప్రేమలో పడిపోయా' అని నయనతార చెప్పింది. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ ప్రేమాయణం అనంతరం 2022 జూన్ 9న ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు సరోగసీ విధానం ద్వారా ఉయిర్, ఉలగం అనే కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written